కథ

# స్వేచ్ఛ

సాయంత్రం నాలుగు దాటింది. బస్టాండులో సిటీబస్ కోసం ఎదురుచూస్తోంది సునీత.

తను ఎక్కాల్సిన బస్సు తప్ప మిగతావన్నీ వరుసగా వస్తున్నాయ్.

'స్కూళ్లు వదిలే టైం అయింది. ఇంక ఇప్పట్నించీ బస్సులు బాగా రష్‌గా వుంటాయి. త్వరగా బస్సు వస్తే బావుండును. పిల్లలు స్కూల్నుంచి వచ్చేలోగా ఇల్లు చేరుకోవచ్చు' అనుకుంది సునీత. ఆలోచిస్తూనే బస్‌షెల్టర్ క్రిందకు చేరింది.

అసలు ఉదయాన్నే బయల్దేరి వద్దనుకుంది. అక్కయ్య కదలనివ్వలేదు. 'భోజనం చేసి వెళ్లువుగాని' అంటూ బలవంతపెట్టింది. నిన్న అక్కయ్య కూతురు శర్వాణికి సీమంతం వేడుకలన్నీ ముగిసేసరికి చాలా పొద్దుపోయింది. ఒంటరిగా రాత్రిపూట రావడం ఎందుకులే అని తనే బద్ధకించింది. పైగా అన్నయ్య-వదినలు, పిల్లలు, బంధువులు అంతా సందడిగా వుంది. నిజంగా రాత్రంతా ఎంతో సరదాగా గడిచిపోయింది. ఎప్పుడూ మొగుడూ, పిల్లలూ... వంటింటి చాకిరీ... ఇదే కాదు జీవితం! మధ్య మధ్య ఇలాంటి ఆటవిడుపులుండాలి. అందుకే ఇలాంటి ఫంక్షన్లు ఏర్పడ్డాయేమో!

దూరంగా ఇటే వస్తున్న బస్ కనిపించింది. గబగబా అడుగులు అటువేసి బస్ నెంబర్ని చూసింది. తన కాలనీ బస్ కాదు. ఉసూరుమంటూ మళ్లీ వెనక్కి వచ్చింది. 'ఈ టైములో బస్సు వుండాలే! పోనీ ఆటోలో వెళ్తే? అమ్మో... మూడు రూపాయలతో బస్‌లో వెళ్ళేదానికి ఇరవై రూపాయలవుతుంది. చూద్దాం. మరో పదినిమిషాలు వెయిట్ చేసి చూద్దాం' అనుకుంది సునీత.

నిన్న ఉదయం ఇంట్లోనుంచి బయల్దేరినప్పుడు సుధాకరం వార్నింగ్ ఇచ్చాడు- "మీ వాళ్లను చూస్తే నీకు ఒళ్లు తెలియదు. వాళ్లు వుండమన్నారనీ, వీళ్లు కదలనివ్వలేదని సాకులు చెప్పి వుండిపోకు. రాత్రి పొద్దుపోయినా సరే తిరిగివచ్చెయ్. పిల్లలతో నేను చావలేను!" అన్నాడు విసుగ్గా.

"మీరూ రావొచ్చుగదా? అందరం వెళ్తే అక్కయ్య సంతోషిస్తుంది కూడాను" అని తనంటే, "అసలు నువ్వు వెళ్లటమే నాకిష్టం లేదు. ఇంకా నన్నూ రమ్మంటావేమిటి? ఆఫీసులూ, స్కూళ్లూ మానేసి పేరంటాలకీ, సీమంతాలకీ పోవడమేమిటి? నీకసలు బుద్ధుందా? ఇంకా ఈరోజుల్లో కూడా ఈ చాదస్తపు పేరంటాలేమిటో నాకర్థం కాదు!" అంటూ రుసరుసలాడాడు.

'ఆయనంతే! దేనికీ కలిసిరారు. ఎడ్డెం అంటే తెడ్డెం అంటారు. ఏం మనిషో' నిట్టూర్చింది సునీత.

'ఇప్పుడు ఇంటికెళ్లగానే వుంటుంది తనపని. పిల్లలిద్దరూ అలిగి కూర్చుంటారు. ఆయన ఆఫీసునుంచి రాగానే క్లాసు తీసుకుంటారు. తప్పదు. అన్నీ భరించాల్సిందే! హాయిగా తనవాళ్లతో రెండు రోజులు గడపటానికి కూడా తనకి స్వాతంత్ర్యం లేదు. ఛ...ఛ... ఏం బ్రతుకో!' విసుక్కుంది లోలోపల.

'ఈ బస్సు ఇంకా వచ్చి చావదేం? పిల్లలిద్దరూ స్కూల్నించి వచ్చేసి వుంటారు. పాపం పక్కింటి పంకజాక్షిగారు వాళ్లతో ఏం తంటాలు పడుతున్నారో?' అనుకుంది సునీత.

దాహంగా వుంది. కాస్త దూరంలో చెరుకు రసం బండి వుంది. వెళ్లి ఓ గ్లాసు తాగుదామా అనుకుంది. 'తీరా జ్యూస్ తాగే టైముకి బస్ వస్తే? ఒద్దులే ఇంటికెళ్లాక హాయిగా ఫ్రిజ్‌వాటర్ తాగొచ్చు' అనుకుంది.

బస్‌షెల్టర్ వెనక కూరగాయల బళ్లు. నవనవలాడుతూ కూరలు కనువిందుగా వున్నాయ్. 'ఇంట్లో కూరలు అయిపోయాయ్. ఆయన మార్కెట్‌కెళ్లి ప్రొద్దున తెచ్చారో లేదో. పోనీ కొన్ని కూరలు తీసుకుంటే?' ఒక్క నిముషం మనసు వూగిసలాడింది. అంతలో దూరంగా రెండు బస్సులు వస్తూ కన్పించాయి. ఆశగా ముందుకు వెళ్లి చూసింది. రెండూ హండ్రెడ్ 'వి'లు. 'ఛ...ఛ... ఎప్పుడూ ఇంతే! ఈ కాలనీ బస్ కోసం పడిగాపులు పడాల్సిందే. వస్తే అన్నీ కట్టకట్టుకుని ఒక్కసారే వస్తాయి. లేకపోతే గంటలు గడిచినా రావు' అసహనంగా నిలబడ్డ సునీత చేతికి మరో చేయి తాకింది.

ఉలికిపాటుగా చూసింది సునీత.

"నన్ను గుర్తుపట్టావా?" అన్నదామె చెయ్యినొక్కుతూ.

ఒక్క క్షణం నిదానించి చూసింది సునీత. ఆ కళ్లు, గొంతు, ముఖం ఎక్కడో చూసినట్టే అన్పించింది.

"మీరు..." అన్నది సందిగ్ధంగా.

"ఆ.. నేనే" అన్నది నవ్వుతూ.

ఆమె తన జ్ఞాపకశక్తిని పరీక్షిస్తోందని అర్థమైంది సునీతకి.

"పోనీ.. ఏలూరు కాలేజీ గుర్తుందా?"

బుర్రలో అప్పుడు మెరిసింది జ్ఞాపకం. "నువ్వు... నువ్వు వాసంతి కదూ?" అన్నది.

"అమ్మయ్య! ఇప్పుడు గుర్తుపట్టావ్. నేను నిన్ను చూడగానే గుర్తించాను. నువ్వేం మారలేదు" అన్నది వాసంతి.

"కానీ, నువ్వు గుర్తుపట్టలేనంత మారిపోయావ్. అందుకే వెంటనే చెప్పలేకపోయాను!" అన్నది సునీత.

"ఔను. నాకీమధ్య ఒళ్లు వచ్చిందిలే! వయసూ మీద పడ్తోంది కదా" అని నవ్వింది వాసంతి.

దాదాపు పదిహేనేళ్ల తర్వాత వాసంతిని చూస్తుంటే అప్పటిదాకా వున్న చిరాకు మాయమైంది సునీతకు. "ఏవిటి? ఇంత హఠాత్తుగా.. ఈ వూళ్లోనే వుంటున్నావా?" అడిగింది ఆశ్చర్యంగా.

"ఏం? ఈ హైద్రాబాద్‌లో నువ్వు మాత్రమే వుండాలా?" అన్నది నవ్వి.

"అలా ఎందుకంటాను తల్లీ! ఈ వూళ్లోనే వుంటూ ఇంతకాలం మనం కలుసుకోలేకపోవడం ఆశ్చర్యమనిపించింది. ఏవిటో నువ్వు ఉత్తరాలు రాయడం కూడా మానుకున్నావు కదా!"

"ఔనౌను. నువ్వు మహా ఉత్తరాల మీద ఉత్తరాలు గుప్పిస్తున్నావ్ పాపం!" దెప్పింది.

"సారీ వాసంతీ! ఏవిటో అశ్రద్ధ. పెళ్లయి సంసారమనే ఊబిలోపడి అన్నీ మర్చిపోతున్నాం"

"నన్ను కలుపుకోకు. నాకు నువ్వు బాగానే గుర్తొస్తావు. మనం కాలేజీలో గడిపిన రోజులన్నీ గుర్తున్నాయ్"

"అది సరే. అన్నట్టు మీవారేం చేస్తున్నారు? ఎక్కడ వుంటున్నారు? ఎంతమంది పిల్లలు?" అంటూ ప్రశ్నల్ని కురిపించింది.

"మా ఆయన బ్యాంక్ ఆఫీసర్. వనస్థలిపురంలో వుంటున్నాం. పిల్లలు ఇద్దరు. ఇక్కడకు షాపింగ్ కోసం వచ్చాను. చాలా... ఇంకా వివరాలు

కావాలా?'' అంది వాసంతి నవ్వుతూనే.

''అదిగో నీ బస్ వచ్చింది!'' అంది సునీత.

''వస్తే రానీయ్. ఇది కాకపోతే ఇంకొకటి. ఇన్నాళ్లకు కలిశాం. అప్పుడే విడిపోవటమా?'' అంది వాసంతి.

''నిజం చెప్పావ్. అప్పుడే విడిపోయే స్నేహమా మనది? అప్పట్లో ఎంతో క్లోజ్‌గా వుండేవాళ్లం. ఎన్నో చర్చలు, వాదనలు... పుస్తకాల్ని చదివి వాటిని గురించి వాదోపవాదాలు. ఏవిటో ఆరోజులే వేరు. డిగ్రీ అయ్యాక నువ్వు పోస్టుగ్రాడ్యుయేషన్ కోసం వైజాగ్ వెళ్లిపోయావు. కొన్నాళ్లు మనమధ్య ఉత్తరాలు నడిచినా, ఆ తర్వాత నాకు పెళ్లి సెటిల్ కావటంతో ఆగిపోయాయి. అవునూ... నా పెళ్లికి నువ్వు రానేలేదు!'' అంది నిష్ఠూరంగా సునీత.

''అప్పుడు నాకు ఎగ్జామ్స్'' అంది వాసంతి.

''అన్నట్టు నువ్వు కూడా నా పెళ్లికి రాలేదు'' అని గుర్తుచేసింది వాసంతి.

''అప్పుడు నాకు డెలివరీ టైం'' అంది సునీత.

ఇద్దరూ నవ్వుకున్నారు. చుట్టూ వున్నవాళ్లు వీళ్లవంకే కుతూహలంగా చూస్తున్నారు.

''లలితేం చేస్తోంది?'' అడిగింది సునీత.

''ఏం చేస్తుంది, పెళ్లి చేసుకుని మొగుడితో కాపురం చేస్తోంది. చదువుకునే రోజుల్లో తెగపోజులు కొట్టేది. తాను కలెక్టర్ అవుతాననీ, పెళ్లంటూ చేసుకుంటే అమెరికా సంబంధమే చేసుకుంటాననీ గొప్పలు చెప్పేది. పాపం, డిగ్రీ పూర్తవగానే ఇండియా అబ్బాయినే చేసుకుని వంట చేసిపెడ్తోంది'' అన్నది వాసంతి.''

ఏవిటో వాసంతీ!



గొల్లపూడి రాజ్యలక్ష్మి

ఆడదానికి మొగుడూ-వంటా, పిల్లా పీచూ తప్పవేమో! ఎంత చదివితేనేం, చివరకు వంటింట్లోకి పోక తప్పదుకదా?''

''అదే మన దౌర్భాగ్యం. ఎన్నో అనుకుంటాం. ఏదీ చేయలేం! ఆశయాలన్నీ ఆచరణ దగ్గరకొచ్చేసరికి నీరుగారిపోతున్నాయ్. ఈ ఉమెన్స్ లిబ్‌లు, స్త్రీవాదాలు... పుస్తకాల్నీ, వేదికల్నీ దాటి సామాన్య గృహిణి వంటగది దాకా రావటంలేదు. ఎంతో టాలెంట్ వున్నవాళ్లు కూడా సరైన సమయంలో సముచితంగా నిర్ణయించుకోలేక తమ ఆశల్ని, ఆశయాల్ని చంపుకుని పరిస్థితులతో రాజీపడిపోతున్నారు. ఈ 'రాజీ' అన్నది ఆడదాని జీవితంలో ముఖ్యమైనది అయిపోయింది'' అంది వాసంతి నిట్టూరుస్తూ.

''నువ్వేం మారలేదు వాసంతీ! అప్పుడూ ఇలాగే వాదించేదానివి. 'స్వాతంత్ర్యం అన్నది ఒకరు ఇచ్చేది కాదు. మన పుట్టుకతోనే వుంది. నిలుపుకోవడమన్నది మన చేతుల్లోనే వుంది' అనేదానివి. ఇంతకీ నువ్విప్పుడు ఏం చేస్తున్నావ్? ఎం.ఎ చేశావ్ కదా! ఏదైనా జాబ్ చేస్తున్నావా? లేక అందరిలాగానే మీ ఆయనకి వండి వారుస్తున్నావా?'' అడిగింది నవ్వుతూ సునీత.

మరో రెండు బస్సులు వచ్చి పోయాయి. కబుర్లలో పడి ఇద్దరూ పట్టించుకోలేదు.

''నా సంగతి సరే! నీ విషయాలు చెప్పు. మీయన ఎలాంటివాడు? ఎంత మంది పిల్లలు? 'ఆడదానికి ఆర్థిక స్వాతంత్ర్యం, స్వేచ్ఛే కాదు... పిల్లల్ని కనటంలో కూడా స్త్రీల ఇష్టానికే మగవాడు కట్టుబడి వుండాలి' అనేదానివి కదా!'' అడిగింది వాసంతి ఆరాగా.

''అవును. అందులో సందేహమేముంది? నా సంగతి నీకు తెల్సుగా. అనుకున్నది సాధించితీరాలనే పట్టుదల నాది. 'ఇద్దరు చాలు' అన్నాను. ఓకే అన్నారు మా ఆయన. ఏమాటకామాటే చెప్పుకోవాలి... పాపం... మా ఆయన నా మాటకు ఎదురుచెప్పరు'' అన్నది సునీత. మనసులో క్రితం రోజు తనతో పడిన ఘర్షణ గుర్తొచ్చి నిట్టూర్చింది.

# హలో ఫ్రెండ్

**మనీష్ అగర్వాల్**
వయసు:24సం.లు,
హాబీలు:ఇంటీరియల్ డెకరేషన్,
అడ్రస్:మనీష్ అగర్వాల్, కేరాఫ్
షుర్ సన్‌సార్,
ఇం.నెం.27-14-60, రాజగో
పాలాచారి స్ట్రీట్, విజయ
వాడ-2

**వి.రాజశేఖర్**
చదువు:ఇంటర్+డి.ఎం.ఇ,
హాబీలు:చెస్, మ్యూజిక్,
రీడింగ్, అడ్రస్:వి.రాజశేఖర్,
ఇం.నెం.బి బ్లాక్-2,
ఎ.ఆర్.లేన్, టెలిఫోన్‌భవన్,
అనంతపురం

**సి.కృష్ణమూర్తి**
చదువు:బిఎస్సీ
వయసు:17సం.లు,
హాబీలు:క్రికెట్ ఆడటం, పుస్తక
పఠనం, అడ్రస్:సి.కృష్ణమూర్తి,
సన్నాఫ్ సుబ్రమణ్యం శెట్టి, గొడు
గుమానిపల్లి, గుడ్‌యనామ్
పల్లి పోస్ట్, పెనుమూర్ మండల్,
చిత్తూరు-517126

**పి.వెంకట్**
వృత్తి:వ్యాపారం,
హాబీలు:సంగీతం,
అడ్రస్:పి.వెంకట్, మందపాడు
రైల్వేగేట్, పండు పాన్‌షాప్,
గుడివాడ, క్రిష్ణా-521301

**సి.రవి**
వయసు:19సం.లు,
చదువు:సివిల్ ఇంజనీరింగ్,
హాబీలు:క్రికెట్ ఆడటం, నవ
లు చదవటం, అడ్రస్:సి.రవి,
గొడుగుమానిపల్లి, గుడ్‌యానా
ంపల్లి పోస్ట్,
చిత్తూరు-517126

**హెచ్.రఘు**
వయసు:21సం.లు,
చదువు:ఇంటర్, హాబీలు:కలం
స్నేహం, అడ్రస్:హెచ్.రఘు,
కేరాఫ్ దేవిహోటల్, బీచ్‌పల్లి
పోస్ట్, గద్వాల్, మహబూబ్‌న
గర్-509125

**ఎం.డి.సులేమాన్**
వయసు:18సం.లు,
చదువు:ఇంటర్ ఫస్టియర్,
హాబీలు:క్రికెట్ ఆడటం, చెస్,
పుస్తకపఠనం,
అడ్రస్:ఎం.డి.సులేమాన్,
సన్నాఫ్ ఎం.డి.అబ్దుల్‌నబీ,
ఇం.నెం.8-25, పద్మశాలివీధి,
పరకాల, వరంగల్-506164

**కోన నాగార్జునరావు**
వయసు:27, చదువు:బిఎ,
హాబీలు:వ్యాసాలు, కవితలు
రాయటం, సంఘసేవ,
అడ్రస్:కోన నాగార్జునరావు,
ఇం.నెం.36-10, జి.కె.నగర్,
ఇ.సి.ఐ.ఎల్-500062

**కృష్ణ**
వయసు:27సం.లు,
హాబీలు:కలంస్నేహం,
అడ్రస్:కృష్ణ,
ఇం.నెం.15-1-38, మంగలి
పాలెం, ఒంగోలు-523002

**సి.హెచ్.రాజగంగారాం**
వయసు:26సం.లు,
చదువు:ఎం.ఎస్సీ
హాబీలు:క్రికెట్,
అడ్రస్:సి.హెచ్.రాజగంగారాం,
కేరాఫ్ భారత్ టైలర్,
ఇం.నెం.14-82, ఎస్.సి.వాడ,
మోర్తాడ్, నిజామా
బాద్-503225

**బి.శ్రీనివాస్**
వయసు:25సం.లు,
చదువు:ఇంటర్,
హాబీలు:డ్రాయింగ్, కలం
స్నేహం, అడ్రస్:బి.శ్రీనివాస్,
ఇం.నెం.1-97, ఎలాలా వాడ,
మోర్తాడ్, నిజామా
బాద్-503225

**ఓ.బుజ్జిబాబు**
వయసు:19సం.లు,
చదువు:బిటెక్, హాబీలు:డాన్స్
చెస్, అడ్రస్:ఓ.బుజ్జిబాబు,
కేరాఫ్ మేరీసలోమి(టీచర్),
ఇం.నెం.5-8-821, అశోక్‌న
గర్ కాలనీ, కామారెడ్డి, నిజా
మాబాద్-503111

**ఎస్.రమేష్**
వయసు:26సం.లు,
చదువు:బి.కాం, హాబీలు:కలం
స్నేహం, అడ్రస్:యస్.రమేష్,
ఆర్టీసీ బస్టాండ్, పలమనేరు,
చిత్తూరు-517408

**ఆర్.సి.సోమశేఖర్**
వయసు:18సం.లు,
చదువు:ఇంటర్ ఫస్టియర్,
హాబీలు:కలంస్నేహం,

''అదృష్టవంతురాలివి!'' అంది వాసంతి.

''ఇంతకీ మీ ఆయన సంగతేమిటి? ఆ వ్యక్తిత్వాన్ని గౌరవిస్తాడా?'' అంది మాట మారుస్తూ సునీత.


''ఆయనకి స్త్రీలంటే చాలా గౌరవం. అసలు ఇంట్లో పెత్తనమంతా నాదే. నేను గీసిన గీత దాటరు. నిజంగా సునీతా... అలాంటి భర్త దొరకటం ఎన్ని జన్మల పుణ్యమో అన్పిస్తుంది!'' అంది వాసంతి నవ్వు వెనుక విషాదాన్ని దాచుకొని.

రాత్రి బార్‌కెళ్లి తాగి పొద్దుపోయి వచ్చిన భర్త 'ఏవిటీ తిండి? ఇంత సంపాదించి నీ ముఖాన పోస్తున్నా, కమ్మగా వండిపెట్టడం కూడా చేతయిచావదు. ఎందుకు పనికొస్తావు? నీకు చదువుకున్నాననే గర్వమే! ఆ పొగరు చూస్తేనే నాకు ఒళ్లు మండుతుంది' అంటూ పిల్లలముందే తిట్టిన విశ్వం గుర్తొచ్చాడు.

''అలాగా! మొత్తానికి మంచి భర్తని పొందగలిగావు. అదృష్టవంతురాలివి. అవునూ... అంత ఆదర్శవంతమైన నీ భర్తనీ, పిల్లల్నీ చూడాలని వుంది. నీ అడ్రస్ ఇవ్వు!'' అంది సునీత.

''ఓ... తప్పకుండా. అన్నట్టు నీ అడ్రస్, ఫోన్ నెంబర్ కూడా ఇవ్వు. నీ కుటుంబాన్ని నేనూ చూడాలిగా?'' అంది వాసంతి.

ఇద్దరూ తమ తమ హేండ్ బ్యాగ్‌ల్లోంచి కాగితం, పెన్ను తీసి తమ అడ్రస్‌లు రాశారు. చేతి వాచీ చూసుకుని ఉలిక్కిపడింది సునీత. ఐదున్నర యింది. హఠాత్తుగా తెలివి వచ్చిన దాన్లా కంగారు పడింది. అప్పుడే కదలబోతున్న తమ కాలనీ బస్సును చూసింది.




''అదిగో నా బస్. వస్తా వాసంతీ! మళ్లీ కలుద్దాం'' అంటూ ఆదుర్దాగా పరిగెత్తింది సునీత.

''ఓ...కె... బై'' అంటూ చెయ్యి ఊపింది వాసంతి.

చేతిలో వున్న తమ ఇంటి అడ్రస్ కాగితాన్ని నలిపి పడేసి-

'హమ్మయ్య! అడ్రస్ తీసుకుని ఎక్కడ ఇంటికొస్తుందో అని భయపడి చచ్చాను' అనుకుని తేలిగ్గా నిట్టూర్చింది వాసంతి.

బస్సు ఎక్కి సీటులో కూలబడి... 'బతుకుజీవుడా' అనుకుంది సునీత.

చేతిలోని తమ ఇంటి అడ్రస్ కాగితాన్ని చింపి ముక్కలు చేసింది. 'ఇంకా నయం... బస్సు రావటంతో బతికాను. లేకపోతే అది ఈ అడ్రస్ తీసుకుని ఇంటికొస్తే నా పరువు పోయేది!' అనుకుంది నిట్టూర్చి. *